TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 206 | మంగళవారం 22 - 10 - 2024 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెల్లడి

**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 21:-** నిజామాబాద్ పోలీస్ పరేడు గ్రౌండ్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడిస్) అంకిత్ మాట్లాడుతూ దేశ రక్షణలో బి.ఎస్.ఎఫ్, సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు రక్షణ దళాలు దేశ, సమాజ రక్షణకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక మనందరి సంరక్షణకు పాటుపడుతున్నారని, ఎండనక, వాన,ఆనక సరిహద్దుల వెంట గస్తీ కాస్తూ, మనందరి రక్షణ కల్పిస్తున్న పోలీసులు వారి నిర్వహించే వృత్తి చాలా గొప్పదని, అటువంటి వృత్తి లో అమరులైన పోలీసులను స్మరించు కోవటం అనేది వారిని గౌరవించడంగా, శాంతిని నెలకొల్పటం కొరకు పోలీసులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని వారిని స్మరించుకోవటం మనందరి కర్తవ్యం 'అని, పోలీస్ అమరవీరుల త్యాగం మరవరాని దని, విధి నిర్వహణలో ప్రాణాలు స్మరించుకోవటమే మనందరి విధి అని తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలవు తుండడం వెనుక పోలీసులు కృషి దాగి ఉందని అన్నారు. మన దేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో



పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు.

అనంతరం నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ బి. కోటేశ్వర రావు మాట్లాడుతూ, ప్రతీ పోలీస్ తమ విధి నిర్వహణలో కర్తవ్యం కోసం ముందుంటారు, 1959 అక్టోబర్ 21న విధి నిర్వహణలో ఉన్న 10 మంది సి.ఆర్.పి.యఫ్ సిబ్బంది లడక్ లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా ఎదురు దాడిలో ప్రాణాలు అర్పించడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం జరుగుతున్నది. ఈ సంవత్సరం కాలంలో దేశ వ్యాప్తంగా 214 పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మన తెలంగాణ రాష్ట్రం పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్లలో 1986 నుండి నేటి వరకు 19 మంది పోలీసు



అధికారులు తమ ప్రాణాలను కోల్పోయారని, అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం విధులు గౌరవ ప్రధంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి " పేరు పేరున" నివాళులు అర్పించి, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్ప-గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి, వారి ఆత్మశాంతికి, అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. అనంతరం అమరవీరుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాకేజీలు అదనపు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ (లా అండ్ ఆర్డర్) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పిలు, శ్రీనివాస రావు, రవింధర్ రెడ్డి, నాగేంద్రచారీ, నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు 1,2,3,4,5,6 రిజర్వుఇన్స్పెక్టర్స్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

## ఐదు తరాల ... 125 మందితో బలగం

**జనం వెలుగు, నందిపేట:-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవధిలో జిల్లా నిజామాబాద్లో పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణ వెళ్లల్లో కొన్ని గ్రామాలను తొలగించాల్సిన నేపథ్యంలో ప్రజలు చల్లచదరైయ్యారు. ఇది నందిపేట మండలంలోని ఓ ఊరు గంగాసరం కథనం. ఐతే ఈ గ్రామ ప్రజలందరిని ఏకం చేయడానికి ఇటీవల ఓ మంచి కృషి జరిగింది. గత 2నెలల నుంచి ప్రయత్నించిన ప్రతిఫలం మొన్నటికి సఫలమైంది. అదే చెంగాల్ రాజన్న గంగవ్వా గారి "బలగం" కలయిక. ఆ బలగం వేడుక ఆదివారం గంగాసరం గ్రామంలో జరపడం విశేషం. ఈ "బలగం" కోసం ముంబై నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన సులం బాబూరావు (రాంపూర్) కార్యనిర్వహకులుగా కృషి చేశారు. వీరికి అన్ని విధాల తోడుగా గంగాధర్ జోర్పూర్, శ్రీనివాస్



గంగాసరం, నరేష్, రమేష్, మధు గంగాసరం వాళ్ళున్నారు. మరిముఖ్యంగా తమ "తాత అయి" ల జ్ఞాపకార్థంగా 5తరాల నుంచి పలు జిల్లాల్లోని అనేక గ్రామాల్లో నివసిస్తున్న 125మంది తమ బలగం సభ్యులను ఏకం చేశారు. భౌతికంగా దూరమైపోయిన తమ వారసత్వ బంధాలను తిరిగి దగ్గరకు చేసిన ఘనత దక్కింది. ఓ రోజు కల్సికట్టుగా గడపాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఆనందోత్సవంలో భాగంగా రెండు



మేకలతో బోజన విందు (దావత్) ఏర్పాటు చేశారు. దీనితోపాటు ఫ్యామిలీ సభ్యులందరు ఆట పోటీలు డ్యాన్స్ లతో తమ "ఐతిహాసిక బలగం" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా తమ బలగం సభ్యులైన సిఐ రణజిత్ కుమార్ వరంగల్ నుంచి రావడం వారికి స్ఫూర్తినిచ్చింది. సభ్యులు ఆటపాటల తోపాటు తమ దుఃఖ సుఖాలను షేర్ చేసుకున్నారు. చివర్లో తమ బలగం యొక్క ఔన్నత్యాన్ని ఎల్లప్పుడూ కాపాడు కోవాలంటు సభ్యులు సమిష్టిగా నిర్ణయించుకున్నారు.

## కోర్టులలో మౌలిక సదుపాయాలే ముఖ్యం

**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 21:-** న్యాయస్థానాలలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలకు, న్యాయస్థానాలు మౌలిక వసతుల కల్పన ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మినారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్ లు తెలిపారు.నిజామాబాద్, బోధన్ కోర్టు ప్రాంగణాలలో న్యాయాధికారుల కోసం నూతనంగా నిర్మించనున్న గృహ వసతి నిర్మాణాలకు వారు వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వాగతోపన్యాసం చేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్ధులు న్యాయవాదులు, న్యాయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిన్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాలలో న్యాయాధికాలుకు అదే ప్రాంగణాలలో అందుబాటులో ఉండే విదంగా గృహ సముదాయాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా ఆయన అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ ను పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి మాట్లాడుతూ, కోర్టు సముదాయాలలోనే న్యాయాధికాలుకు క్వార్టర్స్ ఉండడం మూలంగా త్వరితగతిన వారు కోర్టు విధులకు చేరుకోగలరని అన్నారు. దీని వలన దూర భారం తగ్గి కోర్టు విధులలో న్యాయాధికాలు నిమగ్నం కాగలుగుతారని ఆయన పేర్కొన్నారు. కోర్టు సముదాయాలలో న్యాయాధికాలుక గృహ వసతి కల్పించడం వలన భద్రతపరమైన సమస్యలు ఉండవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ అన్నారు.పూరాతన



క్వార్టర్స్ స్థానంలో నూతనమైనవి ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలని ఆయన రోడ్డు భవనాల శాఖ అధికారులకు సూచించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా శిథిలావస్థకు చేరిన ఓల్డ్ క్వార్టర్స్ స్థానంలో నూతనమైన క్వార్టర్ నిర్మించుకోబోవడం శుభసూచకమని అన్నారు.లిఫ్ట్ లను మంజూరు చేసిన హైకోర్టు న్యాయమూర్ధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలుకు సౌలభ్యకరంగా ఉండే విదంగా న్యాయాధికాల నూతన భవన నిర్మాణాలు ఉంటాయని ఆశించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ, గోపికృష్ణ, చైతన్య, బార ప్రధా కార్యదర్శి వసంథ్ రావు, ఉపాధ్యాక్షుడు రాజు, బార్ ప్రతినిధులు దీపక్, శ్రీకాంత్, సురేష్, కవిత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రావు, ఆకుల రమేష్, ఆశా నారాయణ, మానిక్ రాజు, రవి, ప్రసాద్, బాను తదితరులు పాల్గొన్నారు.

### నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే

**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన ఎనుపోతుల హన్మాయి, మెండోరా మండలంలోని కోడిచర్ల గ్రామానికి చెందిన పెద్ద రాజన్నలకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు హైదరాబాద్ లో సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఎల్ఓసిలను అందజేయడం జరిగింది. పల్లికొండకు చెందిన ఎనుపోతుల హన్మాయికి 2 లక్షల రూపాయల ఎల్ఓసిని, కోడిచర్లకు చెందిన పెద్ద రాజన్నకు లక్ష రూపాయల ఎల్ఓసిని అందజే యడం జరిగింది. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి మంజూరు చేయించి మాకు అందించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేసిన మేలు మరచి పోలేమని వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి తమ కృతజ్ఞతలను తెలి యజేశారు.

### ఎమ్మెల్సీ ఓటరు నామోదు దరఖాస్తు ఫారాలు అందజేత




**జనం వెలుగు, ఆర్మూర్:-** న్యాయవాద బార్ అసోసియేషన్ మాజి సంయుక్త కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆద్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య అద్యక్షతన ఎమ్మెల్సీ ఓటరు నామోదు దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది. ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య సీనియర్ న్యాయవాదిలోక భూపతి రెడ్డిలు మాట్లాడాడు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నామోదును ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ సద్వి నియోగం చేయించుకోవాలని వారు అన్నారు. న్యాయవాదులు అందరూ ఓటరు నమోదు చేయించుకొని ఎన్నిక లలో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించి అందరికీ ఆదర్శంగా నిలవ వలసిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషన్ కార్యదర్శి అరుణ్ కుమార్, న్యాయ వాదులు చిలుక కిష్టన్న, పోచన్న, అమితాబ్ కిరాడ్, ఆవుల అశోక్, జిజి రామ్, అవారి రమేష్, సంగీత ఖాందేశ్, ఏర్గట్ల గణేష్ తదితర న్యాయవా దులు పాల్గొన్నారు.


### కస్తూర్బా బాలికల విద్యాలయంలో సౌకర్యాలను కల్పిస్తా



**జనం వెలుగు, బాల్కొండ:-** బాల్కొండ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన భీంగల్ గల కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో గల సమస్యలను పరిష్కరింపజేస్తానని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చాడు. భీంగల్ లోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి ఆయన మాట్లాడాడు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన అన్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపాడు. గత ప్రభుత్వ హయాంలో భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తిరిగి అలాంటి సంఘటనలు పునారా వృతం కాకుండా చూస్తామని ఆయన చెప్పాడు. పాఠశాలకు విశాల మైదానం ఉన్నప్పటికీ ఒక లెవెల్ లో లేదని, దీనిని చదును చేయిస్తానని, పాఠశాల యందు డైనింగ్ రూమ్, నీటి సౌకర్యం వంటి పనులు చేపడతామని ఆయన తెలిపాడు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన టాయిలెట్లను నిర్మిస్తామని ఆయన అన్నాడు. త్వరలో సంబందిత ఇంజనీర్లతో ప్రతిపాదనలు తెప్పించుకొని పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జీవో నెంబర్ 29 రద్దుచేసి గ్రూప్ -1, పరీక్షలు రీ షెడ్యూల్ చేయాలి

#### అడ్వకేట్ జగన్ మోహన్ బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ



**జనం వెలుగు, నిర్మల్:-** గ్రూప్ 1పరీక్షలలో బి సి, ఎస్సి, ఎస్టీ విద్యార్థుల కు అన్యాయం జరిగిందని జగన్ మోహన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జీవో నెంబర్ 29 ప్రకారం ఓపెన్ కేటగిరిలో రిజర్వేషన్ అభ్యర్థికి ఉన్నత మార్కులు వచ్చినప్పటికిని జనరల్ లో తీసుకోవడం లేదు. దీనివల్ల మరో రిజర్వుడు అభ్యర్థికి ఛాన్స్ ఉండదు, తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఓపెన్ కేటగిరీలో పరీక్షలు నిర్వహించి, రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్తుంది,కానీ అభ్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు,కావున ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 29 రద్దు చేయాలని జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఈ జీవో వల్ల బీసీ,ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 55 తెచ్చినప్పటికీ బీసీ,ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని జీవోను ఎత్తేశారు, కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు 29 జీవో తీసుకువచ్చి బీసీ,ఎస్సీ,ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ జనరల్ కోటాలో ఎంపిక చేయకుండా రిజర్వేషన్స్ వరకు పరిమితం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు, మిగతా 50 శాతం అగ్రకులాలకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ విధంగా రిజర్వేషన్లకే పరిమితం చేయడం ప్రభుత్వానికి తగదని ఇది రాజ్యాంగానికి హక్కులకు విరుద్ధమని జగన్ మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. బహుజన విద్యార్థుల భవిష్యత్తు కొరకు బిఎస్పీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.

# జాప్యానికి తావులేకుండా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ మంజూరీలు

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు**
**రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు**



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 21:–** జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొని 513 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.5.13 కోట్ల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా శీఘ్రగతిన మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు.


నిజానికి గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలన కారణంగా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతీ నెలా వడ్డీ రూపేణా రూ. 6 వేల కోట్లను ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించాల్సి వస్తోందని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. అయినప్పటికీ ఎనలేని ఆర్థికభారాన్ని సైతం భరిస్తూ తమ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీని అమలు చేయడంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించేలా, 20, 21 ప్యాకేజీల పనులను పూర్తి చేయించేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికగా ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, 2007 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డితో కలిసి తన ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూతను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ తోడ్పాటు క్రమక్రమంగా పెరుగుతూ, ప్రస్తుతం షాదిముబారక్, కల్యాణలక్ష్మి కింద లక్షా 116 రూపాయల చొప్పున లబ్దిదారులకు తోడ్పాటును అందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు అందజేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిర్లక్ష్యానికి గురైన నిజామాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. రాజకీయాలకు అతీతంగా నగర ప్రగతికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లికి స్వాగతం పలికిన కలెక్టర్



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 21:** నిజామాబాద్ నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు సోమవారం విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు కు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్ద పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్, కమిషనర్ భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు మంత్రి జూపల్లి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# బిసి జిల్లా మహిళ అధ్యక్షురాలుగా లావణ్య



**జనం వెలుగు, ఆర్మూర్:–** జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా పిప్పెర లావణ్యను నియమించినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వీటి శ్యామ్ ప్రసాద్ తెలిపాడు. ఈ సందర్భంగా కొండవీటి శ్యామ్ ప్రసాద్ మాట్లాడాడు. ప్రతి బిసి మహిళ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరాడు. నూతనంగా ఎన్నికైన కమిటీ జిల్లాలో బిసి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణనకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశాడు. తనకు పదవి కట్టబెట్టి నందుకు జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్య నారాయణ, జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు వీణా గౌడులకు నూతన అధ్యక్షురాలుగా ఎంపికైన లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమిష్టి కృషితో జిల్లాలో కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాంగిరి నర్సయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ మంచిర్యాల ప్రభాకర్ చారి, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ రుక్మాజీ, మహిళ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగ రాజుల రామ, ఉపాధ్యక్షురాల్లు దేశాయి కల్పన, పూస జయమ్మ, కార్యదర్శి కవిత, వేముల వెంకమ్మ, నల్లూరి గంగమణి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం, రెచ్చగొడ్తున్న బిఆర్ఎస్ నాయకులు

**టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడు**



**జనం వెలుగు, నిజామాబాద్:–** రాష్ట్రంలో తమ రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చకొడ్తున్నారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడు విమర్శించాడు. జిల్లా కేంద్రంలోని బస్వ గార్డెన్స్ లో సోమవారం త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించాలని మార్గ నిర్దేశాన్ని ఆయన చేశాడు. రాబోవు ఎంఎల్సి ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నాడు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సారిగా లేకున్న ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సిఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నాడని ఆయన అన్నాడు. దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లను కల్పించడంతో పాటు బదిలీల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపాడు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజి మంత్రి బోధన్ శాసన సభ్యుడు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మెన్ లు అనిల్, మానాల మోహన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, సునీల్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులకు ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**జనం వెలుగు, బాల్కొండ:–** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన ఎనుపోతుల హన్మాయి, మెండోరా మండలంలోని కోడిచర్ల గ్రామానికి చెందిన పెద్ద రాజన్నలకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు హైదరాబాద్ లో సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఎల్ఓసిలను అందజేయడం జరిగింది. పల్లికొండకు చెందిన ఎనుపోతుల హన్మాయికి 2 లక్షల రూపాయల ఎల్ఓసిని, కోడిచర్లకు చెందిన పెద్ద రాజన్నకు లక్ష రూపాయల ఎల్ఓసిని అందజే యడం జరిగింది. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి మంజూరు చేయించి మాకు అందించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేసిన మేలు మరచి పోలేమని వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి తమ కృతజ్ఞతలను తెలి యజేశారు.

# సహా చట్టం ప్రజలకు పట్టం



**జనం వెలుగు, నిజామాబాద్:–** ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో 4(1)b సమాచారం అందుబాటులో ఉంచాలి. సమాచార హక్కు చట్టం 2005 ను అనుసరించి ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో 17 అంశాల 4(1)b సమాచారాన్ని పౌర సమాచార అధికారి తమ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని ఆదర్శ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు కోరినప్పుడు అందించాలని అన్నారు 17 అంశాల 4(1)b సమాచారంలో 1సంస్థ కు సంబంధించిన వివరాలు విధులు భాధ్యతలు 2శాఖలు సంస్థల అధికారుల ఉద్యోగుల అధికారాలు విధులు 3నిర్ణయాలు తీసుకోవడానికి అనుసరించే పద్ధతులు పర్యవేక్షణ జవాబుదారీతనం కు వున్న మార్గాలు 4తమ భాధ్యతలు నిర్వహణకు రూపొందించిన నియమావళి 5ఉద్యోగుల భధ్యతలనిర్వహణకు వినియోగిస్తున్న నియమావళి రెగ్యులేషన్స్ ఆదేశాలు మన్యువల్లు రికార్డులు 6తమ వద్ద ఉన్న తన అధీనంలో ఉన్న వివిధ డాక్యుమెంట్ల పట్టిక 7 డాక్యుమెంట్ల విధాన రూపకల్పన అమలు చేసే ప్రక్రియలో ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులకు ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించడానికి ఏదైనా ఏర్పాటు వుంటే దాని వివరాలు 8 ప్రతి ప్రభుత్వ యంత్రాంగం బోర్డులు కౌన్సిల్లు కమిటీలు సంస్థలో ఏర్పాటు చేసుకున్న సలహా సంగా సభ్యుల పట్టిక ఇతర విభాగాల సమావేశాలు బహిరంగ మైనవేణ కాదా ఆయా సమావేశాల మనిట్స్ ప్రజలకు వెల్లడించేవే నా కాదా 9 అధికారులు ఉద్యోగుల వివరాలను తెలిపే డైరెక్టరీ 10 అధికారుల ఉద్యోగుల వ్యక్తిగతంగా ప్రతి నెల పొందే జీత భత్యాల రాయితీలు 11 తమ ఏజెన్సీలకు కేటాయించిన బడ్జెట్లు ప్రణాళికలు ప్రతిపాదిత వ్యయాలు పంపిణీ చేసిన నిధుల నివేదికలు 12 రాయతీల కార్యక్రమాలను అమలు చేసే పద్ధతి కేటాయించిన సొమ్ము లబ్దిదారుల సమాచారం 13 రాయతిల పర్మిట్లు ఆథరైజేషన్లు పొందిన వారి వివరాలు 14 అందుబాటులో అధీనంలో ఉన్న సమాచారం ఎలక్ట్రానిక్ రూపంలో నిక్షిప్తమైన సమాచారం 15 సమాచారం పొందడానికి పౌరులకు కల్పించిన సదుపాయాలు గ్రంథాలయాలు రీడింగ్ రూములు వుంటే వాటి పని వేళలు 16 సహాయ ప్రజా సమాచార అధికారుల పేర్లు హెూదాలు 17 ప్రతి ఏడాది పై అంశాలపై సవరించిన తాజా సమాచారాన్ని ప్రకటించాలి ప్రతి పౌరులు ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 ధరకాస్తు ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు సంబందించిన సమాచారాన్ని పొందవచ్చు అని అన్నారు.

# ఘనంగా బౌద్ధ భిక్షువు నల్లపోశవ్వ జయంతి



**జనం వెలుగు, మోర్తాడ్:–** ధర్మ సమాజ పార్టీ (డి.ఎస్.పి) మోర్తాడ్ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ బౌద్ధ భిక్షువురాలైన నల్లా పోశవ్వ జయంతి కార్యక్రమం తమ కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా నిజామబాద్ మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో డి.ఎస్.పి పార్టీ రాష్ట్ర జిల్లా మండల కార్యకర్తలు ఈ సందర్భంగా ఉత్సవంలో పాల్గొన్నారు. పోశవ్వ ఆశీసులు పొంది గ్రామంలోని నిలువెత్తు అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమైయ్యారు. ఈ మేరకు ప్రత్యేకంగా హాజరైన డి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి హరీష్ గౌడ్ మాట్లాడుతూ,"ఓటు" అనే అమూల్యమైన ఆయుధం బాబాసాహెబ్ అంబేద్కర్ తమ దేశ ప్రజలకు అందించారని, మాన్యవర్ కాన్షిరాం దానికి పదను పెట్టి రాజ్యాధికారం హస్తగతం చేసిన ఐతిహాసిక తీరును చక్కగా విశ్లేషించారు. రాజ్యాధికారం తోనే పీడిత ప్రజల సకల సమస్యలకు సుమార్గం కావున బహుశంఖ్యక బీసీ ఎస్సి ఎస్టీల ఐక్యతకు కృషి చేయాల్సిన అవసరాన్ని గౌడ్ నొక్కి చెప్పారు. ఓటు విలువను తెల్పుతూ దొంగ ఓటుకు అమ్ముడు పోవద్దని అనేక మంచి ఉదాహరణలతో ప్రజలకు వివరించారు. చివర్లో కార్యకర్తలు బహుజనుల ఐక్యత వర్ధిల్లాలి ! పూలే పెరియార్ అంబేద్కర్ల ఐడియాలజీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఇందులో పార్టీ ప్రముఖులు పోడేటి రమేష్, వెంకట్, బొబ్బిలి కిషోర్, దులూరి రాజ్యం, బాలే ఇస్తార్, రాకేష్, అర్జున్, నీలకంఠం, గంగాధర్, జగన్,భారత విద్యార్థి మోర్చా నేత దయ్య రఘువీర్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

# ప్రజావాణికి 82 ఫిర్యాదులు



**జనం వెలుగు, నిజామాబాద్, అక్టోబర్ 21:–** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.